# ఇండియన్ జాగ్రఫీ

## భారతదేశం – జనాభా

దేశంలో మొదటి జనగణన 1872లో లార్డ్ మేయో ఆధ్వర్యంలో జరిగింది. 1881 నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనగణనను నిర్వహిస్తున్నారు. 2011లో 15వ జనాభా లెక్కలను (స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏడోది) సేకరించారు. 2010 ఏప్రిల్ 1న అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ పేరు నమోదుతో 15వ జనగణన ప్రారంభమైంది. ఈ ప్రక్రియ 2011 మార్చి 31 వరకు కొనసాగింది. ఈ జనగణనకు అప్పటి సెన్సెస్ కమిషనర్ డాక్టర్ చంద్రమౌళి నేతృత్వం వహించారు.

✪ 2011 జనాభా లెక్కల సేకరణకు సుమారు రూ. 2,200 కోట్లు వెచ్చించారు. ఈ ప్రక్రియలో 27 లక్షల మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వీరు ఒక సంవత్సరంపాటు 16 భాషల్లో జనాభా లెక్కలను సేకరించారు. వీటికి అయిన తలసరి ఖర్చు రూ. 18.19. జనాభా లెక్కల అధ్యయన శాస్త్రాన్ని డెమోగ్రఫీ అని అంటారు.

✪ భారతదేశ జనాభా అమెరికా జనాభా కంటే 3.6 రెట్లు, బ్రెజిల్ జనాభా కంటే 6 రెట్లు, కెనడా జనాభా కంటే 33 రెట్లు, ఆస్ట్రేలియా జనాభా కంటే 55 రెట్లు అధికంగా ఉంది. ప్రపంచంలో అధిక జనాభా కలిగిన దేశాల్లో చైనా, అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్ దేశాలను మినహాయిస్తే మిగిలిన ఏ దేశ జనాభా ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర జనాభా కంటే అధికంగా లేదు.

**2011 జనాభా గణాంకాలు (సవరించిన వివరాలు)**

★ మొత్తం జనాభా – 121.08 కోట్లు (121,08,54,977 మంది)

★ పురుషులు – 62.32 కోట్లు (62,32,70,258)

★ స్త్రీలు – 58.75 కోట్లు (58,75,84,719)

★ జనాభా వృద్ధి రేటు – 17.7 శాతం (2001 – 11 మధ్య)

★ 1991 – 2001 మధ్య వృద్ధి రేటు – 21.54 శాతం

★ పురుషుల్లో వృద్ధి రేటు – 18.12 శాతం (2001 – 11 మధ్య)

★ స్త్రీలలో వృద్ధి రేటు – 17.19 శాతం (2001 – 11 మధ్య)

★ అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాలు: ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ్ బంగ

★ అత్యల్ప జనాభా ఉన్న రాష్ట్రాలు: సిక్కిం, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్, గోవా

★ అత్యధిక జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం: పాండిచ్చేరి (దిల్లీ మినహాయింపు)

★ అత్యల్ప జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం: లక్ష దీవులు

### జనాభా – వివరాలు

2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తర్ ప్రదేశ్ (16.51%), మహారాష్ట్ర (9.28%), బిహార్ (8.60%), పశ్చిమ్ బంగ (7.54%) మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

✪ అధిక జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాల్లో పుదుచ్చేరి (0.10%), చండీగఢ్ (0.09%) తొలి రెండు స్థానాల్లో నిలిచాయి.

✪ లక్ష దీవులు (0.01%), డామన్ అండ్ డయ్యూ (0.02%) అత్యల్ప జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలుగా నమోదయ్యాయి. దిల్లీ జనాభా 1.39 శాతం. అయితే దిల్లీని NCT గా గుర్తించడం వల్ల దీన్ని కేంద్రపాలిత ప్రాంతంగా పరిగణించరు.

### అక్షరాస్యత

ఆరు సంవత్సరాల వయసు ఉండి, తనపేరు తాను చదవడం, రాయడం వచ్చిన వారిని అక్షరాస్యులుగా పరిగణిస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రాల్లో కేరళ (94.0 శాతం), మిజోరాం (91.3 శాతం), త్రిపుర (87.2 శాతం), గోవా (88.7 శాతం) తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.



R-27-7-16

- ✪ బిహార్ (61.8 శాతం), అరుణాచల్‌ప్రదేశ్ (65.4 శాతం), రాజస్థాన్ (66.1 శాతం), ఝార్ఖండ్ (66.4 శాతం) అత్యల్ప అక్షరాస్యత కలిగిన తొలి నాలుగు రాష్ట్రాలు.
- ✪ అత్యధిక అక్షరాస్యత కలిగిన కేంద్రపాలిత ప్రాంతం లక్షదీవులు (91.8 శాతం). అత్యల్ప అక్షరాస్యత కలిగిన కేంద్రపాలిత ప్రాంతం దాద్రానగర్ హవేలి (76.2 శాతం). ఢిల్లీ అక్షరాస్యత 86.2 శాతం.
- ✪ దేశంలో అక్షరాస్యత 73 శాతం. ఇది పురుషుల్లో 80.9 శాతం, స్త్రీలలో 64.6 శాతంగా ఉంది.

## జనసాంద్రత

ప్రతి చదరపు కిలోమీటర్‌కు ఎంతమంది జనాభా నివసిస్తున్నారో తెలిపేదాన్ని జనసాంద్రత అంటారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో జనసాంద్రత ప్రతి చదరపు కిలో మీటర్‌కు 382 మంది.

**అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రాలు:** బిహార్ – 1106 ప్ర.చ.కి.మీ., పశ్చిమ్ బంగ – 1028 ప్ర.చ.కి.మీ., కేరళ – 860 ప్ర.చ.కి.మీ.

**అత్యల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రాలు:** అరుణాచల్ ప్రదేశ్ – 17 ప్ర.చ.కి.మీ., మిజోరాం – 52 ప్ర.చ.కి.మీ., సిక్కిం – 86 ప్ర.చ.కి.మీ.

**అత్యధిక జనసాంద్రత ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు:** చండీగఢ్ – 9258 ప్ర.చ.కి.మీ., పాండిచ్చేరి – 2547 ప్ర.చ.కి.మీ.

**అత్యల్ప జనసాంద్రత ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు:** అండమాన్ అండ్ నికోబార్ దీవులు (46 ప్ర.చ.కి.మీ.), దాద్రానగర్ హవేలి (700 ప్ర.చ.కి.మీ.), లక్షదీవులు (2149 ప్ర.చ.కి.మీ.). ఢిల్లీలోని జనసాంద్రత ప్రతి చదరపు కిలో మీటర్‌కు 11,320 మంది.

| మతాల వారీగా జనాభా వివరాలు - 2011 | | |
|---|---|---|
| మతాలు | జనాభా | మొత్తం జనాభాలో శాతం |
| హిందువులు | 96.63 కోట్లు | 79.8 శాతం |
| ముస్లింలు | 17.22 కోట్లు | 14.2 శాతం |
| క్రైస్తవులు | 2.78 కోట్లు | 2.3 శాతం |
| సిక్కులు | 2.08 కోట్లు | 1.7 శాతం |
| బౌద్ధులు | 0.84 కోట్లు | 0.7 శాతం |
| జైనులు | 0.45 కోట్లు | 0.4 శాతం |
| ఇతర మతస్థులు | 0.79 కోట్లు | 0.7 శాతం |
| ఏ మతాన్ని చెప్పనివారు | 0.29 కోట్లు | 0.2 శాతం |

## స్త్రీ – పురుష నిష్పత్తి

ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంతమంది స్త్రీలున్నారో తెలిపే గణాంకాలను స్త్రీ – పురుష నిష్పత్తి అంటారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో స్త్రీ – పురుష నిష్పత్తి 1000 : 943.

**అత్యధిక స్త్రీ – పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రాలు:** కేరళ (1000 : 1084), తమిళనాడు (1000 : 996).

**అత్యల్ప స్త్రీ – పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రాలు:** హరియాణ (1000 : 879), జమ్మూ కశ్మీర్ (1000 : 889), సిక్కిం (1000 : 890).

- ✪ అత్యధిక స్త్రీ – పురుష నిష్పత్తి ఉన్న కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి (1000 : 1037), అత్యల్ప స్త్రీ – పురుష నిష్పత్తి ఉన్న కేంద్రపాలిత ప్రాంతం డయ్యూ – డామన్ (1000 : 618). కేంద్ర రాజధాని ప్రాంతం ఢిల్లీలోని స్త్రీ – పురుష నిష్పత్తి 1000 : 868.

## జనాభా వృద్ధిరేటు

జనాభా వృద్ధిరేటును గత జనాభా లెక్కల ఆధారంగా అంచనా వేస్తారు. దీన్ని రెండు రకాలుగా లెక్కిస్తుంటారు. అవి: దశాబ్దపు వృద్ధిరేటు, వార్షిక వృద్ధిరేటు. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశజనాభా 102.87 కోట్లు. అదేవిధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 121.08 కోట్లు. 10 సంవత్సరాల్లో దేశంలో పెరిగిన జనాభా 18.19 కోట్లు. దీన్నిబట్టి 2011 జనాభా లెక్కల ప్రకారం దశాబ్దపు వృద్ధిరేటు 17.70 శాతం.

- దేశంలో అత్యధిక దశాబ్ద వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాలు: మేఘాలయ (27.9%), బిహార్ (25.4%) జమ్మూ కశ్మీర్ (23.6%), మిజోరాం (23.5%).
- దేశంలో అత్యల్ప దశాబ్దపు వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాలు: మణిపూర్ (18.6%), నాగాలాండ్ (0.6%).
- దేశంలో అత్యధిక దశాబ్దవృద్ధి రేటు కలిగిన కేంద్రపాలిత ప్రాంతం దాద్రానగర్ హవేలి (55.9%).
- దేశంలో అత్యల్ప దశాబ్దవృద్ధి రేటు కలిగిన కేంద్రపాలిత ప్రాంతాలు: లక్ష దీవులు (6.3%), అండమాన్ అండ్ నికోబార్ దీవులు (6.9%), ఢిల్లీలో దశాబ్దపు వృద్ధి రేటు 21.2 శాతం.
- దశాబ్దపు వృద్ధి రేటు పురుషుల్లో 17.1 శాతం కాగా, స్త్రీలలో 18.3 శాతంగా ఉంది.

## గ్రామీణ – పట్టణ జనాభా

ప్రతి జనాభా లెక్కల్లో గ్రామీణ – పట్టణ జనాభాను లెక్కిస్తుంటారు. దీన్నిబట్టి పట్టణాల పెరుగుదల, గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి కల్పనలను అంచనా వేయొచ్చు

- 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామాల్లో నివసించే జనాభా 68.8 శాతం. పట్టణ ప్రాంతాల్లో నివసించే జనాభా 31.2 శాతం. దేశంలో అధిక పట్టణ జనాభా ఉన్న రాష్ట్రం మహారాష్ట్ర. అత్యధిక శాతం పట్టణ జనాభా ఉన్న రాష్ట్రం గోవా. దేశంలో అత్యధిక గ్రామీణ జనాభా ఉన్న రాష్ట్రం ఉత్తర్ ప్రదేశ్.
- అత్యధిక జనాభా ఉన్న నగరాలు (మెగా సిటీలు): గ్రేటర్ ముంబయి 18.4 మిలియన్లు, దిల్లీ 16.3 మిలియన్లు., కోల్‌కతా 14.1 మిలియన్లు, చెన్నై 8.7 మిలియన్లు, బెంగళూరు 8.5 మిలియన్లు, హైదరాబాద్ 7.7 మిలియన్లు.
- దేశంలో 'మిలియన్ నగరాలు' 53 ఉన్నాయి. ఈ నగరాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఉత్తర్ ప్రదేశ్. ఈ రాష్ట్రంలో 'మిలియన్ నగరాలు' 6 ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పట్టణాలు అధికంగా ఉన్న రాష్ట్రం తమిళనాడు.
- మహారాష్ట్రలోని థానే దేశంలోనే అత్యధిక జనాభా ఉన్న జిల్లాగా నిలిచింది. ఈ జిల్లాలో 1.10 కోట్ల జనాభా నివసిస్తున్నారు. దేశంలో అతి తక్కువ జనాభా ఉన్న జిల్లా అరుణాచల్ ప్రదేశ్‌లోని దిబాంగ్ వ్యాలీ. ఇక్కడ కేవలం 7,948 మంది ఉన్నారు.

**దేశంలో గ్రామీణ - పట్టణ జనాభా వివరాలు**

| సంవత్సరం | గ్రామీణ జనాభా | పట్టణ జనాభా |
|---|---|---|
| 1951 | 82.7% | 17.3% |
| 1961 | 82.0% | 18.0% |
| 1971 | 80.1% | 19.9% |
| 1981 | 76.7% | 23.3% |
| 1991 | 74.3% | 25.7% |
| 2001 | 72.2% | 27.8% |
| 2011 | 68.8% | 31.2% |

- 0 నుంచి 6 సంవత్సరాల్లోపు పిల్లల్లో స్త్రీ పురుష నిష్పత్తి 1000 : 919 గా ఉంది. ఈ నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రం మిజోరాం (1000 : 971), అల్పంగా ఉన్న రాష్ట్రం హరియాణ (1000 : 830).
- దేశ జనాభాలో షెడ్యూల్డ్ కులాల జనాభా 16.63 శాతం. జనాభా పరంగా అధికంగా ఉన్న రాష్ట్రం ఉత్తర్ ప్రదేశ్, అత్యల్పంగా ఉన్న రాష్ట్రం మిజోరాం (1,218 మంది). శాతాల వారీగా 31.9 శాతంతో పంజాబ్ తొలిస్థానంలో, 0.11 శాతంతో మిజోరాం చివరి స్థానంలో ఉన్నాయి.
- దేశ జనాభాలో షెడ్యూల్డ్ తెగల జనాభా 8.6 శాతం. అయితే జనాభా పరంగా మధ్యప్రదేశ్ ప్రథమ స్థానంలో, గోవా చివరి స్థానంలో ఉన్నాయి. శాతాల వారీగా 94.4 శాతంతో మిజోరాం మొదటి స్థానంలో, 0.56 శాతంతో ఉత్తర్ ప్రదేశ్ చివరి స్థానంలో నిలిచాయి.

| దేశంలో అక్షరాస్యత వివరాలు | | | |
|---|---|---|---|
| సంవత్సరం | పురుషులు (%) | స్త్రీలు (%) | దేశం మొత్తంలో (%) |
| 1951 | 27.16 | 8.86 | 18.33 |
| 1961 | 40.40 | 15.35 | 28.30 |
| 1971 | 45.96 | 21.97 | 34.45 |
| 1981 | 56.38 | 29.76 | 43.57 |
| 1991 | 64.13 | 39.29 | 52.21 |
| 2001 | 75.26 | 53.67 | 64.84 |
| 2011 | 80.09 | 64.6 | 73.00 |

**మాదిరి ప్రశ్నలు (2011 జనగణన)**

**1.** కిందివాటిలో అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) బిహార్ 4) పంజాబ్

**2.** దేశంలో స్త్రీల అక్షరాస్యత ఎంత శాతం?

1) 64.6 శాతం 2) 80.9 శాతం 3) 73.2 శాతం 4) 59.4 శాతం

**3.** కిందివాటిలో దశాబ్దపు వృద్ధి రేటు అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

1) మేఘాలయ 2) మణిపూర్ 3) గోవా 4) త్రిపుర

**4.** కిందివాటిలో అత్యల్ప జనాభా ఉన్న రాష్ట్రం ఏది?

1) మిజోరాం 2) గోవా 3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

**5.** దేశంలో ఎన్ని మిలియన్ నగరాలున్నాయి?

1) 9 2) 6 3) 53 4) 21

**6.** దేశంలో అత్యధిక శాతం పట్టణ జనాభా ఉన్న రాష్ట్రం?

1) మహారాష్ట్ర 2) గోవా 3) తమిళనాడు 4) ఆంధ్రప్రదేశ్

**7.** ఏ జనాభా లెక్కలను 'గొప్ప విభాజక సంవత్సరం'గా పేర్కొంటారు?

1) 1981 2) 1961 3) 1951 4) 1921

**8.** దేశంలో ముస్లిం జనాభా ఎంత శాతం?

1) 23.2 శాతం 2) 16.4 శాతం 3) 19.2 శాతం 4) 14.2 శాతం

**9.** 2011 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ – పురుష నిష్పత్తి ఎంత?

1) 1000 : 943 2) 1000 : 933 3) 1000 : 923 4) 1000 : 917

**10.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో పట్టణ జనాభా ఎంత శాతం?

1) 38.8 2) 42.1 3) 36.2 4) 31.2

**జవాబులు**

1-3; 2-1; 3-1; 4-3; 5-3; 6-2; 7-4; 8-4; 9-1; 10-4.

**రచయిత: ఎస్.వి. నారాయణ**